TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 319 | ఆదివారం 09 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

## ముందుకు సాగని..భూ భారతి

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 8:–** భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్స్తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్‌లో కూడా 35 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదిస్తామని ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యూజర్ఫ్రెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్ ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్‌ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్‌లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్‌లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్‌ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్‌ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్స్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు. పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో




మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి సర్వర్ ప్రాబ్లమ్స్‌తో ఎన్ఐసీ సతమతవుతున్నది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్‌లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి ధరణి సాఫ్ట్వేర్‌లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది. ఆన్లైన్లో పహాణీ రికార్డుల నిర్వహణ వంటివన్నీ కొత్త చట్టం ప్రకారం చేయాల్సి ఉంది. అయితే ఇందుకు రూల్స్ ప్రధానం కానున్నాయి. 13బీ, 38ఈ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. దీనికి రూల్స్ కావాలి. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు సంబంధించి కూడా రూల్స్లోనే స్పష్టత దొరకనుంది. గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డు, ట్రిబ్యునళ్లు, అప్పీళ్ల వ్యవస్థ, ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సాయం అందించడం వంటివి భూ భారతి చట్టం రూల్స్ లో ముఖ్యమైనవి ఉన్నాయి.

## చెరువుల ఆక్రమణ...తర్వాత కన్వర్షన్...

**జనం వెలుగు, నిజామాబాద్, ఫిబ్రవరి 8:–** సాగునీటి వనరుల అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతు వేలకోట్ల రూపాయలు సాగునీటి నిలువకు పంటలకు నీరు అందించేందుకు అనేక వయ ప్రయాసలు ఓర్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. కానీ ప్రయోజనం లేకుండా పోతుంది. నిజామాబాద్ జిల్లాలోని చెరువుల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇరిగేషన్ రెవెన్యూ శాఖలు వాటి పరిరక్షణకై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకపోవడమే ఎందుకు కారణం. శిఖం భూములు కబ్జాకు గురవుతున్న అధి కారులు పట్టించు కో కుండ కబ్జా చేస్తున్న వారికి సహకరించడం వల్ల జిల్లా మండల కేంద్రాల్లో ఉన్న చెరువులు కాలువలు వాగులు, కనుమరు గైపోతున్నాయి. జిల్లాలో 1,225 వరకు చెరువులు ఉన్నాయి. ఈ చెరువులు వాగుల ద్వారా సుమారు రెండు లక్షల 25 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఈ చెరువులపై ఆధారపడి ఉంది. నిజామాబాద్ శివారు డిచ్ పల్లి మండలంలోని ఘన్‌పూర్‌లో 102 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి చెరువులో దాదాపు 15 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైంది. ఈ పరిధిలోనే గల 44 వ జాతీయ రహదారి పక్కనే గల ఏదుల చెరువు 39 ఎకరాలు ఉండగా ఇందులో దాదాపు 40 శాతానికి పైగా కబ్జాకు గురైంది. గత ప్రభుత్వం లో ఉన్న అధికార పార్టీ లీడర్లే సంబంధిత అధికారులతో చేతులు కలిపి చెరువులను కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా మధ్యలో నుండీ కొనసాగుతున్న నేషనల్ హైవే 44 పరిధిలో ఉన్న జక్రాన్ పల్లి ఆర్మూర్ బాల్కొండ డిచ్పల్లి ఇందల్వాయి మండల కేంద్రాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. స్థానికంగా ఉన్న భూముల పట్టాదారులు ఉండడంతో అత్యధిక ధరలు పలికే మండల కేంద్రాలలోని స్థలాలపై అధి కారుల కన్ను పడింది అక్కడ ఎకరాకు కోట్లపైనే రేటు పలుకుతోంది. ఇక్కడే రియా ల్టర్లకు అద్భుతమైన ఆలోచన తట్టింది అదే చెరువులను కబ్జా చేయడం బరంతీతో నింపడం నాలా కన్వర్షన్ చేయడం మున్సిపల్ పరిధిలో అయితే ముంతకల్ చేయడం వెనువెంటనే ప్లాట్లు చేసి అమ్మడం సొమ్ము చేసుకోవడం ఇక్కడి రాజకీయ నాయకులకు ఇది వెన్నతో పెట్టిన విద్య. చిన్న చితక ద్విచక్ర వాహనాలపై తిరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారంతో అనుబంధం ఉన్న రాజకీయ నాయకులు నేడు ఖరీదైన కార్లలో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందనంగా తమకు సహకరించిన వారికి సహకరించినంత స్థాయిలో వాటాలు వేసుకొని స్వపక్షం విప క్షం అని తేడా లేకుండా కలిసి పంచుకుం టున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండలతో కబ్జాలకు పాల్పడిన భూములు నాలా కన్వర్షన్ అయి మున్సిపాలిటీలో సైతం ముంతకిలై ఇంటి



నెంబర్లు కేటాయించ బడ్డాయి. ఇలాంటి సంఘటనలు జిల్లా నలు మూలల నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ తాతంగం అంతా కొన సాగుతుండడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారుమరికొందరు అవినీతి అధికారులు తమ స్వామి భక్తిని చాటుకొని ఇచ్చింది పుచ్చు కొని దొంగ చాటుగా వారికి సహకరిస్తూ సూచనలు ఇస్తూ పక్కాగా పని చేసి పెడుతున్నారు. జిల్లాలో ఉన్న మొత్తం చెరువులు ప్రస్తుతం మిగిలి ఉన్న చెరువులు 1,225 ఉన్నాయి ఈ చెరువులలో దాదాపు ఒక 175 కు పైగా చెరువులు కబ్జాకు గురయ్యాయి ఇటీవల జరిపిన సర్వేలో ఇంచుమించుగా ఈ సంఖ్య స్పష్టమైంది జిల్లాలో చెరువుల కబ్జా పెరిగి నీటి సామర్థ్యం తగ్గితే ఈ ప్రభావం పంట సాగుపై కూడా పడుతుంది పంట సాగు తగ్గే అవకాశం ఉంది 1975 నుండి రికార్డుల తిరిగి సర్వే చేసి చెరువులను కాపాడాల్సిన అవసరం ఉంది.

### అగ్రవర్ణ నాయకులకు
### బిసి నాయకులు అమ్ముడు పోవద్దు ఎమ్మెల్సీ అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడు

**జనం వెలుగు, ఆర్మూర్:–** అగ్రవర్ణాల నాయకుల ఎత్తుగడలకు, పొగడ్తలకు లొంగక కక్కుర్తి డబ్బులకు బిసి నాయకులు అమ్ముడు పోవద్దని తెలంగాణ బిసి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ సంఘం వ్యవస్థాపకుడు, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడ్ కోరాడు. ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడాడు. గత అసెంబ్లీ ఎన్నికలలో నిస్వార్థంగా బీసీల కోసం పని చేయడం జరిగిందని, ఎవరి బెదిరింపులకు గాని, రాయబేరాలకుగాని లొంగకుండా, బీసీల పక్షాన నికార్సిగా నిలబడడం జరిగిందని ఆయన తెలిపాడు. తర్వాత 2024 పార్లమెంటు ఎన్నికల్లో కూడా బీసీల పక్షాన నిలబడి పోరాడి, ఎన్నికలలో పోటీ చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. ఇప్పుడు తెలంగాణ బీసీ గ్రా డ్యుయేట్స్ ఫోరం స్థాపించి బీసీల కోసమే అనుక్షణం నేను పోరాడు తుంటే, కొంతమంది బీసీ సంఘం నాయకులు, కొన్ని పార్టీలకు అమ్ముడుపోయి బీసీల వ్యవస్థను దెబ్బతీసే విధంగా పనిచేస్తున్నారని ఆయన ఆరోపించాడు. గత 5/6 సంవత్సరాలుగా నిస్వార్థంగా బీసీ సంఘాల కోసం ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నానని, నా బీసీల విషయంలో కొంతమంది నాయకులు, అమ్ముడుపోయే విధంగా చేసినారని వారిని బిసిలే తరిమికొట్టే విధంగా చేస్తానని ఆయన హెచ్చరించాడు. ఉద్యోగ సంఘ నాయకులకు, వివిధ బిసి సంఘాల నాయకులు ఆలోచించి, ఎవరికి లొంగకుండా, బీసీల కోసం పాటుపడే వారికే మీ అమూల్యమైన ఓటును బిసి నాయకుల కోసమే వేసి గెలిపించుకోవాలని ఆయన కోరాడు.



### కాంగ్రెస్ అభ్యర్థి, నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ బైపాస్ వద్ద ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్ట భద్రుల కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలుపుకై శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. మామిడి పల్లి చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తాలో వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఆర్మూర్ నియోజకవర్గపు ఇంచార్జి వినయ్ రెడ్డి, నిజామాబాద్ మాజీ గ్రంథాలయ ఛైర్మన్ మారా చంద్రమోహన్, ఏఎంసి చైర్మన్ సాయిబాబా గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, లింగా గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇస్సాపల్లి జీవన్, ఆర్మూర్ నియోజకవర్గ మండల అధ్యక్షుడు విజయ్, మహిపాల్, రవి, భూమేశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### బాల్కొండలో బిజెపి శ్రేణుల సంబరాలు



**జనం వెలుగు, బాల్కొండ:–** ఇటీవల ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు సాధించి విజయం సాధించి నందుకు శనివారం బాల్కొండలో బిజెపి మండల అధ్యక్షుడు అంబటి నవీన్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడాడు. 27 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతు ఆప్ పార్టీ అవినీతి, స్కాంల పాలనతో విసిగిపోయిన ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టారని ఆయన అన్నాడు. దేశంలో నరేంద్రమోడీ సుపరిపాలనకు ముగ్దులై బీజేపీకి పట్టం కట్టారని, కాంగ్రెస్, ఆప్ పార్టీలు బీజేపీపై ఎన్నో దుష్ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మలేదని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నక్కల గణేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ డైరెక్టర్ ఆరెపల్లి నర్సయ్య, బీజేవై ఎం మండల అధ్యక్షుడు జక్కం శ్రీకాంత్, ఐటీ సెల్ మండల కన్వీనర్ కొత్తింటి రాకేష్, బీజేపీ నాయకులు ఠాకూర్ రాము, ఉట్నూర్ రాంకిషన్, ముత్యాల నందిన్, మగ్గిడి లింగం, ఆకుల సుభాష్, బూర్గు భోజందర్, కాల రవి, తోట నవీన్, తోట నాగేష్, తోట వేణు, చౌటి నవణీత్ బీజేపీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు




**జనం వెలుగు, వనస్థలిపురం:** సామాజిక సేవకురాలు యం. వైష్ణవి తన జన్మదినాన్ని నిరాడంబరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పోకుండా, అనాథల మధ్య జరుపుకోవడం ద్వారా కొంత తృప్తి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వనస్థలిపురంలోని శాంతినికేతన్ మానసిక వికలాంగల ఆశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్పూరి ఠకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు మాట్లాడుతూ సేవలోని సంతృప్తి మరేదానిలోనూ లేదని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా అనాథలు, వృద్ధుల సంక్షేమం కోసం సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ చిత్రకారుడు యం. ప్రవీణ్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు బాలీశ్వర్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్ 13వ స్నాతకోత్సవంలో బొబ్బిలి శరణ్యకు మూడు స్వర్ణ పతకాలు

**జనం వెలుగు, నిజామాబాద్:–** నిజామాబాద్ జిల్లా మాణిక్భండార్‌లోని విజయ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని బొబ్బిలి శరణ్య (హాల్ టికెట్ నెం. 209E1=0010) జేఎన్‌టీయూహెచ్ 13వ స్నాతకోత్సవంలో మూడు ప్రతిష్ఠాత్మక స్వర్ణ పతకాలను అందుకుంది. ఉత్తమ ఔట్‌గోయింగ్ బి.ఫార్మసీ విద్యార్థి అవార్డు జేఎన్‌టీయూహెచ్ బి.ఫార్మసీ కోర్సులో 1వ ర్యాంక్ - షాదాన్ ఎండోమెంట్ గోల్డ్ మెడల్ డా. అంద్రా నాయుడు ఎండోమెంట్ గోల్డ్ మెడల్ ఈ ఘనత శరణ్య అంకితభావం, కృషికి నిదర్శనం. కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందం మార్గదర్శకత్వం కీలకపాత్ర వహించిందని చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ .అమృతలత, ప్రిన్సిపాల్ డాక్టర్.సురేష్ అభినందించారు.

